
# అన్నీరాని చదువులు

**శ్రీరంగం నారాయణబాబు**



మా తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు. ఆయన బాగా ఆస్తి ఆర్జించిపెట్టాడు. కాని లాభం ఏముంది ? బ్రతికిఉన్న రోజుల్లో ఉన్నదంతా కానివాళ్లకు అప్పు సప్పుల క్రింద ఇచ్చివేశాడు. కొన్ని భూములేవో తగాదాలున్న భూములు కొన్నాడు. ఆయన అంత్యకాలానికే మా ఆస్తికి చెందిన వ్యవహారాలన్నీ ఒక ముళ్ల డొంకలా తయారయింది. నేను చిన్న వయస్సులో ఉన్నానని, నాకు వ్యవహారజ్ఞానం తక్కువ అనీ, మాకు దూరపు బంధువు వకాల్తీలో మంచి పేరు సంపాదించుకున్న రఘునాథరావుగారికి, వ్యవహారాలన్నీ వప్పజెప్పి, నాకు గార్డియనుగా నియమించి, తాను దిగవంతుడయ్యాడు. ఆ రోజుల్లో నాకు గార్డియన్ అయిన రఘునాథరావుగారు ఈనాడు నాకు పిల్లనిచ్చిన మామగారు.

నేను పెద్దవాణ్ణయినా, నా వ్యవహారాలు నేను చూడకుండా మా మామగారి చేతుల్లోనే ఉంచేశా ! అందుకు కారణం, నాకు వయస్సు వచ్చేసరికి, దేశంలో స్వతంత్రోద్యమం ప్రారంభమయింది. గాంధీమహాత్ముని సారధిత్వమును అపహాయోద్యమం ప్రారంభించమని, భారత



# అచ్చిరాని చదువులు

జనసభ పాంచజన్యాన్ని పూరించింది. ఆ రోజుల్లో చదువుకు స్వస్తిచెప్పి, అసహాయోద్యమ వాహినీ జలంలో నేను కూడా ఒక నీటి బిందువునై పయనించి ప్రవహించాను. మా మామగారైన రఘునాధరావుగారికి ఇద్దరు కుమార్తెలు. అందులో చిన్నామెను నాకిచ్చి వివాహం చేశాడు. ఆ రోజుల్లో వారి పెద్దమ్మాయి గురించి అపయశస్సు ఆపాదించే కట్టుకథలూ, పుక్కిటి పురాణాలు కొన్ని ఉన్నాయి. ఏది ఎలా ఉన్నా ఆ రోజుల్లో పెద్ద చదువు చదివి, ఎం. బి. బి. ఎస్. పాసయ్యి, మదరాసు మెడికల్ కాలేజీలో బోధించే ఉపాధ్యాయినిగా నియమించబడి, ఉద్యోగంలో చేరిన రోజునే అకారణంగా మరణించిందని, మా మామగారు అందరితో చెప్పే పాఠాంతరం. అందుకే నాకు కూతురు పుట్టినప్పుడు చిన్న వయస్సులోనే నోట మన్నుకొట్టుకు పోయిందని, గొప్ప విద్యావంతురాలు విదుషిమణి అని, అంతే కాకుండా నాకు కలిగిన పిల్ల మూడు మూర్తులా వాళ్ల అక్కగారినే పోలిందని, నా భార్య పట్టుపట్టి నా కూతురికి పేరు వాళ్ల అక్కగారి పేరే పెట్టాలని, సత్యవతి అని పేరు పెట్టించిరి. వాళ్ల అక్కగారు అన్య ప్రదేశంలో చదువుకొని ఉండిపోవడం నుంచి, నాకు ఆమెతో అట్టే పరిచయం లేదు. ఆవిడ శలవులకు వచ్చినప్పుడు ఒకటి, రెండుమార్లు చూడ్డం, మాట్లాడ్డం సంభవించింది. ఆవిడ చాలా అందమైనది. ఆమె కళ్లు అసాధారణ ప్రతిభతో వెలిగేవి. ఆ కళ్లల్లో అందరికంటే ఇతరుల ప్రక్క చూచినప్పుడు, వారి వారి హృదయాల్లో ఉండే భావాలను అవలీలగా గ్రహించ గలిగే ఎక్స్‌రే కెమెరా, అద్దాల నల్లదనంతో తళతళ లాడేవి.

"చచ్చినవాళ్ల కళ్లు చారెడేసి" అని అనే అతిశయోక్తి మా వదినగార్కి, స్వభావోక్తిగా వర్తిస్తుంది. మా మామగారు కూడా మాకు పిల్ల పుట్టిన ఆ రోజుల్లో మీ అమ్మాయి, మా పెద్దమ్మాయినే పోలింది, అని రోషపూరితమైన ముఖంతో అనేవాడు కాని, ఆర్ద్రంగా, కన్నీటితో గానీ, గాద్గదికతోగానీ, అనలేక పోయేవాడు. నా భార్య ఎప్పుడైనా వాళ్ల అక్కను తలచుకొని, కన్నీరు మున్నీరుగా ఏడ్చినప్పుడు అనునయించేటప్పుడు కూడా "మనం ఏడ్చేందుకు అది అర్హురాలు కాదు. అందుచేత విలపించకు" అని అనేవాడు. చిన్నప్పుడే తల్లి చనిపోయి ఇద్దరాడ పిల్లలకు తల్లి, తండ్రి తానే అయి, సాకిన తండ్రి, శిలాహృదయంతో కాఠిన్యం వహించేందుకు కారణం ఏమై ఉంటుందా అని నేను తికమక పడేవాణ్ణి. ఏది ఎలాఉన్నా నా భార్య శీలవతి, అనురాగవతి, సుమతి.

నా కూతురుకిప్పుడు పదహారేళ్ల వయస్సు. ఇంటర్మీడియేట్ ప్యాసయింది. విశ్వవిద్యాలయాని కంతటికి కూడా ఉత్తమంగా ఉత్తీర్ణురాలయింది.

మా అమ్మాయికి వచ్చినన్ని మార్కులు విశ్వ విద్యాలయ చరిత్రలోనే ఒక నూతన పుటను తెరిచిందని అన్నారు. నేటికి కూడా నా సేవ చేశాకే నా బిడ్డకైనా నా భార్య సేవ చేస్తుంది. నా గృహస్థ జీవితం ధన్యమైంది. మా అభిమానం చెరుకున పండు పండినట్లయింది. దేశం కోసం నేనెంతో త్యాగాన్ని చేశాను. స్వతంత్రం వచ్చాక నాకే సహాయం చేస్తానన్నా ప్రభుత్వం నాకు నేను విరాకరించాను. కన్నతల్లికే సేవ చేసిన, పుట్టిన దేశానికి సేవ చేసినా పుణ్యంగా పరిగణిస్తాము. కన్నందుకు మన ఋణం మనం తీర్చుకునేందుకు చేస్తాం.

ఆ సేవకు మూల్యం కట్టి పరిగ్రహించిన వారంతా పాపాత్ములే ననిపిస్తుంది. ప్రజాసేవ చేసేందుకు దరిద్రంచేసి అనేక రోగాలతో అలమటిస్తున్న నా దేశప్రజలకు, వైద్యంచేసి వన్నె కెక్కాలి అనే తలంపుతో మా అమ్మాయిని కూడా ఎం. బి. బి. ఎస్. చదివిద్దామని సంకల్పం కలిగింది. మా మామగారి పేర కూడా నా సంకల్పాన్ని తెలియచేస్తూ ఒక ఉత్తరం వ్రాశాను. మా మామగారు వయోవృద్ధులయినా దారుఢ్యాని కేమి లోటులేదు. కొంతకాలం నుంచి కొద్దిగా ఆయన ఆరోగ్యం పాడవడంవల్ల తానున్న వూరువదిలి పరాయి ఊళ్ళు వెళ్ళడం మానేశాడు. అయినా ఉత్తరం అందేక తాను వెంటనే బయలుదేరి వస్తున్నాననీ, తాను వచ్చే లోపల అమ్మాయి చదువు విషయంలో తొందర పడి ఏ నిర్ణయానికీ రావద్దనీ వ్రాశాడు.


ఈఉత్తరం నాకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఏదైనా ఆయన వచ్చాక, సంప్రతించాకే, అమ్మాయి చదువువిషయంలో కావలసినఏర్పాట్లు చేద్దామనుకొన్నాను. అన్నరీతిని ఆయన విశ్రాంతి తీసుకొంటున్న వూరునుండి బయలుదేరి మా యింటికి వచ్చారు. రాకరాక వచ్చిన తండ్రిని చూచి మా ఆవిడ మిన్నందుకొంది. తండ్రిని చూచి కంట తడి పెట్టుకొంది. మేమంతా భోజనాలు చేశాము. మా అమ్మాయి ఆరోజు తనతో చదువుకొన్న కొంతమంది విద్యార్థినులతో కూడి, వనభోజనం చేసికొనేందుకు వెళ్ళిపోయింది. నా భార్యకూడా ఇంట్లో ఉండడం ఇష్టంలేక, వాళ్ల తండ్రి బజారుకు వెళ్ళి మంచి చీరలు ఎంచుకో మన్నాడు తనకీ. మనుమరాలికీ. రాకరాక వచ్చాను కాబట్టి మంచి బట్టలు నీకు, మనుమరాలికి కొనియిద్దామని వచ్చాను అన్నాడు. అమ్మాయి ఇంట్లో లేదని, అమ్మాయి వచ్చాక వెళతామని నా భార్య అంది. అమ్మాయి లేకపోయినా, నా భార్యను వెళ్ళి మంచి చీరలు ఎంచమని అన్నాడు. ఆడువారికి చీరలన్నా, నగలన్నా అంబుధిలా పొంగిపోతారు సంతోషంతో. అందుచేత మా ఆవిడ వాయువేగ మనోవేగాలతో పరుగెత్తింది, కాఫీలవేళకు వచ్చేస్తానని కేక వేస్తూ రిక్షా ఎక్కింది.

ఇంట్లో మా మామగారు నేనే ఉన్నాము. హాలులో మే మిద్దరం రెండు కుర్చీలలో ఒకరి కెదురుగా ఒకరు కూర్చున్నాము. మా మామగారు మవునంగా కొంతసేపు ఆలోచించి నా ముఖం వంక దీనంగా చూస్తూ జాలిగా బిక్కముఖం వేసి కన్నీటి చుక్కలు కారుస్తూ "మన ఇంటి ఆడపిల్లలకు డాక్టరు చదువు అచ్చిరాదు బాబూ !" అన్నాడు; నాకు నలభై ఐదు ఏళ్ళు వచ్చాయి వంటిమీదకు. నాకు వివాహమై పాతిక ఏళ్ళయింది. మా తండ్రి చనిపోయాక నన్ను ఆదుకొని నా వ్యవహారపుచిక్కులు తీర్చి పిల్లనిచ్చి పెద్దవాణ్ణి చేశాడు. ఈ నా వయస్సంతటిలో కొంపలు మునిగే వ్యవహారపు చిక్కులు వచ్చినా, సంసారంలో హృదయవిదారకమైన సంఘటనలు సంభవించి నప్పుడైనా, మామామయ్య కంటతడి పెట్టడం నే చూడలేదు. అందుచేత ఆయనకంటి నీరు నా హృదయంమీద అశనిపాతంలా పడింది. కొంతసేపు అయితేనే గాని నేతెప్పరిల్లి తేరుకోలేక పోయాను. కొంతసేపయ్యాక కాస్త ధైర్యం చిక్కపట్టుకొని మెల్లగా 'ఇల్లూ, పశువూ, నగా నాణెం, నామం, అచ్చిరావడంలో అర్థంవుందిగాని చదువు అచ్చిరాదనడంలో ఎంత ఆలోచించినా నాకు అర్థంకావడం లేదు' ఎంతో వినయ విధేయతలతో అన్నాను.

అందు కాయన 'నిజమే తండ్రీ! నీకు అర్థం కాదు. నేనూ ఒకప్పుడు అర్థంలేని మాటలని, అభ్యుదయ మార్గంలో నడుద్దామనీ ప్రయత్నం చేసినవాడినే. కాని అనుభవాన్ని బట్టి కొన్ని విషయాలు నీతో చెప్పదలుచుకొన్నాను. ఇప్పటి వరకూ ఈ విషయం నేను ఎవరితోనూ అనలేదు. నా ప్రాణంకంటె ఎక్కువ. ఒకే ఒక కూతురు మిగిలింది. దానితో కూడా ఈ విషయం నే నెప్పుడూ అనలేదు. అందుకు కారణం కుల

## డిగ్రీలపై మోజు !

పారిశ్రామికంగా ప్రగతి పథంలో పయనిస్తున్న పశ్చిమ జర్మనీలో పాత తరహా విద్యా డిగ్రీల పట్ల మరల మోజు పెరుగుతున్నది. జర్మను విశ్వవిద్యాలయాల విద్యా విధానంలో డాక్టర్ డిగ్రీలు, 'మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్' డిగ్రీలు అతి ప్రాచీనమైనవి. గత 20 సంవత్సరాలలో ఎం. ఎ. పట్టభద్రుల సంఖ్య 20 రెట్లు పెరిగింది. 1964లో మ్యూనిచ్ విశ్వవిద్యాలయం నుండి ఎం. ఎ. డిగ్రీలు పుచ్చుకున్నవారు 548 మంది కాగా, 1983లో 3489 మంది ఎం.ఎ. డిగ్రీలు పుచ్చుకున్నారు. అయితే ఎం. ఎ. డిగ్రీ పుచ్చుకున్నవారికి భవిష్యత్తు ఆశాజనకంగా లేదని పాత్రికేయులు, ఉపాధ్యాయులు అంటున్నారు.




శీలాలకూ, వంశమర్యాదల కోసం ఏ అబద్ధాన్ని సృష్టించి లోకంలో ప్రచారం చేశానో, అదే అబద్ధాన్ని నీ భార్యకు కూడా చెప్పాను. అధర్మము అని నాకు తెలుసు. ఎందుచేతనంటే ఒక్కే కడుపు చీల్చుకు వచ్చిన ఇద్దరిలో పెద్దదైన తన అక్క విషయం తనకు చెప్పకుండా ఉండడం పాపమే. ఆ పాపాన్నికూడా ఒడికట్టుకొన్నాను కాని యదార్థాన్ని ఆమెకు తెలియనివ్వలేదు. ఆ విషయాన్ని నాహృదయంలో ఇనుపపెట్టెలో పెట్టిన వస్తువులా దుర్భేద్యంగా దాచాను. ఇప్పుడు తాళాలు నీ చేతికి ఇస్తున్నాను. శిక్షించినా, రక్షించినా, నాకన్నా చిన్నవాడవే అయిన నిన్నే నమ్ముతున్నాను అని ఇక చెబుతాను విను. నేనీ విషయం చెప్పినంతసేపూ అడ్డు రాకూడదు. ప్రశ్నలు వేయకూడదు. ఒక అనుభూతి సంభవించినప్పుడు, అది కూడా ఒక ఉత్తుంగ భంగం లాంటి అనుభూతి అయితే మానవ హృదయం ఎలా ప్రవర్తిస్తుంది? అనే ప్రశ్న ఎంత హృదయ తత్వవేత్త అయినా చెప్పలేడు. కాస్త సావధానంగా విని సానుభూతిని చూపించి, మవునాన్ని వహించి గాలిలో పొగ కలిసిపోయినట్లుగా నీ మనస్సులోనే మరపు మసకలతో చెదరిపోనీ. ఈ విషయం విను.

నేను చాలా బీద కుటుంబానికి చెందినవాడను. నాకు తల్లితండ్రులు చాల చిన్నతనంలోనే పోయారు. నేను ఇంటింటా వారాలు చేసుకొని వీధిలో వెలిగే దీపాలవద్ద చదువుకొని భగవంతుడు బుద్ధి ప్రసాదించాడు కాబట్టి, ప్రతి పరీక్షలో ఉత్తమంగా ఉత్తీర్ణుడనై ఆ రోజుల్లో కూడా ఉచిత వేతనా లిచ్చేవారు గాబట్టి, దమ్మిడీ ఖర్చు పెట్టకుండా చాలాకాలం చదివాను. పెద్ద చదువులు చదివేందుకు కొంతైనా ధనం ఉంటేనే కాని వీలులేక పోవడంవల్ల కాస్త కలిగినకుటుంబంలోంచి అమ్మాయిని పెండ్లి చేసుకున్నాను. వారు చేసిన ధనసహాయంతో పెద్ద పెద్ద పరీక్షలు ప్యాసవడమే కాకుండా చెన్నపట్నం వెళ్లి ప్లీడరు పరీక్ష ప్యాసయి వకాల్తా చేసి రెండు చేతులా ఆర్జించాను న్యాయవాద వృత్తిలో.

సంపాదించిన పేరు విని ప్రభుత్వంవారు మునసబు పని యిస్తానంటే గర్వంగా వద్దన్నాను. నా భార్య కాపురానికి వచ్చిన కొంతకాలం వరకు నాకు సంతానం కలుగలేదు. నా భార్య ఎన్నో నోములూ, వ్రతాలూ చేయగా ఆమె కడుపు ఫలించింది. మగవాడు పుట్టాలని నా భార్య ఎందరి దేవుళ్లకో మ్రొక్కుకొని ఎత్తు కట్టింది. నాకు మొదటి సంతానం వరప్రసాదితయై పుట్టింది. నా సంకల్పం ఏమిటంటే ? మా సత్యవతిని మగవానిలాగే పెంచి పెద్దదాన్ని చేసి విద్యాబుద్ధులుకూడా నేర్పుదామని సంకల్పించుకొన్నాను. అందుకు నా అవ్వకూడా సాయపడి దోహదం చేసింది. మా అమ్మాయిని బడికి పంపినా, నేను శ్రద్ధగా ఇంటి వద్ద ఆమెకు చదువుచెప్పి, పరీక్షలలో అధికమైన మార్కులు సంపాదించి మగవారికంటే మిన్నగా ఉండేటట్లు చేశాను. ఆ రోజుల్లో ఆడవాళ్లకు చదువులే ఉండేవికావు. ఆడువారిచేత పెద్ద చదువులు చదివిద్దామనుకున్నవారిని కులభ్రష్టులనీ, మతభ్రష్టులనీ చూచేటట్లు చూచేవారు. ఆడువారికి ఆ రోజుల్లో పెద్ద చదువులు చదువుదామంటే ప్రత్యేకమైన కళాశాలలు ఉండేవి కావు. మగవాళ్లతో కలసే ఆడువారు చదవవలసి వచ్చేది. అందుచేత అనేకమంది ఆడువారిని పెద్ద చదువులు చదివించేందుకు భయపడేవారు. అనేకమందిచేత మాటలు తిన్నా లక్ష్యపెట్టకుండా సత్యవతిని చదివించాను. నా బిడ్డకూడా దైవభక్తి, పూజా, పునస్కారం కలదు. కాబట్టి శీలాన్ని కాపాడుకొంటూ ఇతరులు అనే అవమానకరమైన మాటలు వహిస్తూ,దించిన తల ఎత్తకుండా కళాశాలకు వెళ్లి, ప్రతి పరీక్షలోను అధికమైన మార్కులు సంపాదిస్తూ ఉపాధ్యాయుల యొక్క గౌరవాభిమానాలు పొందింది.

స్కూలుఫైనలు ప్యాసయిన తరువాత లోకం ఏమనుకున్నా సాహసించి ఇంటరు చదివించాను. ఇప్పుడు మీ అమ్మాయికి వచ్చినట్లే అప్పుడు మా అమ్మాయికి కూడా వల్లమాలిన మార్కులు వచ్చాయి. మా అమ్మాయి డాక్టరుపరీక్ష చదువుతానని పట్టుపట్టింది. అమ్మాయిని చెన్నపట్నం పంపాలి. ఎం. బి. బి. ఎస్. చదివించాలని సంకల్పించుకున్నా నాకు కొంతకాలం క్రితమే భార్యపోవడం రెండో పిల్లను నీకిచ్చి పెండ్లి చేయడం జరిగింది. అప్పుడు మన వూళ్ళో చెంద్రశేఖరయ్యగారని ఒక మునసబుగారుండేవారు. వారి అమ్మాయి కూడా చెన్నపట్నంలో ఉందనీ ఆమె కూడా ఎం.బి.బి.ఎస్. లో చేరుతుందనీ, ఆమెతో కలిసి మన అమ్మాయి కూడా ఉండవచ్చుననీ మునసబుగారు హామీ యిస్తూ పిల్ల విషయంలో భయపడ నక్కర్లేదన్నారు. వారి అమ్మాయి పేర ఉత్తరం వ్రాశారు మా అమ్మాయి గురించి.

మా అమ్మాయి చెన్నపట్నం బయలుదేరుతున్నప్పుడు, "నీవు భయపడకమ్మా. అక్కడ మాకు స్వంత ఇల్లు ఉన్నది. మా ఇంట్లో ఉండి మా అమ్మాయితో కలిసి చదువుకొందువుగాని, నేను కూడా నీ తండ్రిలాంటి వాడనే సంకోచపడ నక్కర్లేదు.' అని అమ్మాయికి ధైర్యం చెప్పారు. పంపలేక పంపలేక మనస్సు రాయిలాంటిది అయినా తల్లిలేని పిల్లను. చదువుకి ఇలా పరాయి వూరు పంపుతున్నప్పుడు తండ్రి అయిన వాడికి ప్రాణం కొట్టాడకుండా ఉంటుందా ? అమ్మాయి చెన్నపట్నం వెళ్లిపోయింది ఎం. బి. బి. ఎస్. చదువుకని. అమ్మాయి ఎం. బి. బి. ఎస్. లో జాయిన్ అయినట్లుగా ఉత్తరం వచ్చింది. ఆ రోజుల్లో డాక్టరు పరీక్షకు చదివేవాళ్ల పోషణ క్రింద విపరీతమైన ధనాన్ని వ్యయం చేయవలసి వచ్చేది. సామాన్యసంసారులు చితికిపోవలసివచ్చేది. తొందరపడి అను చూచుకోకుండా డాక్టరు పరీక్షకు పంపించిన కొద్దిమంది సంసారులు కొంతకాలం చదివించి, బట్టలకయ్యే విపరీతపు ఖర్చు భరించలేక పిల్లల్ని చదువు మాన్పించినవారు కూడా కలరు. రోగి దగ్గరకు వెళ్లినప్పుడు సరియైన దుస్తులతో వెళ్లాలి. డాక్టర్ నచ్చితేకాని మందు పనిచేయదట. మందుకంటే మనిషికే ఎక్కువ ప్రాధాన్యత. ఆసుపత్రిలో ఉండే దుర్వాసన అనుభవించేందుకు అలవాటుపడని విద్యార్థులు, అత్తరువులు కూడా వాడవలసి ఉండేది.

శవపరీక్ష చేసిన చేతులతో అన్నంనోటపెట్ట బుద్ధిపుట్టదు. కాబట్టి పండ్లు, పాలు మొదలైనవి స్పూన్, ఫోర్కులతో తినడం కొందరు ఆంగ్లేయుల్లా అలవాటు చేసుకొనేవారు. పుస్తకాల పరి

# రోదసివీరా రాకేష్!

ఓ వ్యోమ విజేతా!
అశోకచక్ర గ్రహీతా!

చవిచూసావు గగనపు అంచులను
ఛేదించావు అంతరిక్ష రహస్యాలను
స్పృశించావు వింత వింత లోహాలను
కలిగించావు అద్భుత అనుభూతులను

ఎగరేశావు రోదసిలో భారత జండా
నింపావు గర్వాన్ని మా గుండెలనిండా

విశ్వమానవ సౌభ్రాతృత్వం మన మతం
ప్రపంచ దేశ మైత్రి మనకు సమ్మతం

నీ మార్గం, కావాలిక మాకు ఆదర్శం
రకాత్షీ! నా కృతజ్ఞతలివి అందుకో

నీ వెంట విజయాన్ని తెచ్చినందుకు
గత అనుభవాల్ని పాఠాలుగా సాగాలి ముందుకు.

— జి. వెంకటేశ్వర్లు

## అచ్చిరాని చదువులు

మాణం ఖరీదు తలుచుకుంటే ఎంతటివానికైనా తల తిరిగిపోక తప్పదు. చదువుతున్న ప్రతి ఒక్కరికి కోసి, అవయవాలు తెలుసుకునేందుకు, ఒక్కొక్క మృతశరీరం ఇయ్యగలిగే సమర్థత యుద్ధపు రోజుల్లో తప్ప, సామాన్య రోజుల్లో సాధ్యంకాని పని. అందుచేత చదువుకొనే విద్యార్థులు, జట్లు జట్లుగా కూడి ఒకే మృత శరీరాన్ని పరీక్ష చేయవలసి వచ్చేది. మానవ శరీరానికి ఒక రకమైన గోప్యత, రహస్యత, పవిత్రత ఆపాదించారు. కొంచెం వెగటుగాతోస్తాయి ఇటువంటి చదువులు. నేనిలా అంటున్నానని స్త్రీలు, వైద్య విద్య నేర్చుకునేందుకుగాని వ్యతిరేకినని అనుకోకు. అభ్యుదయాన్నే ఆశిస్తారు. స్త్రీలకు స్వాతంత్ర్యం ఇవ్వాలి! అనే నినాదం నేనూ చేస్తాను. పంజరంలో చిలక్లా అనాదినుంచి, ఆడుదాన్ని అస్వతంత్రురాలుగా చేసి, బానిసగా వాడి, పంజరం తలుపులు విప్పాం, స్వేచ్ఛగా తిరగండి! మీకిచ్చిన స్వతంత్రాన్ని, వాడుకోండి. అనిమగువలను మనం హెచ్చరిస్తున్నా, ఇచ్చిన స్వతంత్రాన్ని ఎలా వాడుకోవాలో తెలియక దుర్వినియోగం చేస్తున్నారు ఎక్కువమంది స్త్రీలు. స్వతంత్ర మిచ్చాక మగువలు, స్వతంత్రం వచ్చాక దేశం కూడా ఇచ్చిన దాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.దుర్వినియోగం చేసే స్వతంత్రం కంటే బానిసత్వమే మేలన్నారు: ఆనాటి పరిస్థితులు నీకు తెలిసేందుకని వయస్సు మళ్లినవాణ్ణి కాబట్టి, అనుభవించే మానవస్వభావాన్ని తెలుసుకొన్నవాణ్ణి కాబట్టి నీకు హితోపదేశం చేయడానికి చెబుతున్నానుగాని వాగాడంబరం కోసం కాదు. ప్రస్తుతానికి వస్తున్నాం. అందుచేత నీకు చెప్పవచ్చేదేమంటే ? మా అమ్మాయి చదువుకొన్నంతకాలం అధికమైన డబ్బు పంపవలసి వచ్చేది. కలిగినవాణ్ణే అయినా డబ్బుపంపేందుకు కించపడేవాడిని. అమ్మాయి ప్రతిపరీక్షలో కూడా శ్లాఘింపబడే మార్కులు తెచ్చుకొని బంగారు పతకాలు పొంది భవిష్యత్తు మహోజ్వలంగా ఉంటుందనే ప్రబలమైన ఆశ నాలోనూ, ఆమెనుతెలిసినవారి హృదయాల్లోనూ కలుగజేసింది. జీవితం ఒకలా ఉంటే ఫలం మరోలా ఉండవచ్చు. జీవితానికీ, జీవిత పరిణామానికి సమన్వయం నికరంగా చెప్పగలగడ మనేది హాస్యాస్పదం అవుతుంది. లోకాన్ని, సంఘానితో పాటు బంధువులనూ లెక్కచేయకుండా ఉన్నతాశయంతో నేను చేసిన ఈ పనికి నాకు భగవంతుడు శిక్ష విధించి ఆజన్మాంతం అనుభవించమన్నాడు. నేనే కర్తనని అనుకోవడం నుంచి నాకీ హృదయవేదన. కర్తను నేను కాను, వాక్తను నేను కాను అని అనుకోగలిగితే, కష్టము ఉండదు. కష్టం ఎప్పుడు లేదో సుఖం అప్పుడే లేదు. తటస్థుడై ఉండడం జ్ఞాని చేయగలిగిన పని. నా కసాధ్యం.

అమ్మాయి మదరాసులో చదువుతున్న రోజుల్లో వారానికో ఉత్తరం వ్రాసేది. తన చదువు గురించి, తనను ఉపాధ్యాయుడు ఎంతో మెచ్చుకొన్నారని ప్రతి పరీక్షలోనూ తనకు మార్కులు అత్యధికంగా వస్తున్నాయనీ, రాత్రింబవళ్లు, విరామం లేకుండా చదువుచున్నాననీ, నన్ను ఆరోగ్యం కాపాడుకోమని, అభిమానం ఉట్టిపడేట్టుగా, ప్రేమ వెల్లి విరిసేట్టుగా, కంటనీరు ఒలికేట్లుగా వ్రాసేది. అమ్మాయి వ్రాసిన ఉత్తరాన్ని పదేపదే చదువుకొని ఉవ్విళ్లూరేవాడిని. అమ్మాయి అఖండ ప్రతిభతో చదువుతున్నదనీ సంతోషపడ్డానుగాని, వెలుతురు వెనుక గాఢమైన చీకట్లు ముసురుకొంటున్నాయి అని తెలుసుకోలేకపోయాను. మనుష్యుని మృత్యువు వెంటాడినట్లు దీపానికి మీద చీకటి ఎల్లప్పుడూ ఆశ్రయించే ఉంటుంది. కాంతి హెచ్చుగుచున్నదని సంతోషిస్తాము. కాని వెలుగు తరువాత వచ్చే చీకటి అంతకు ద్విగుణీకృతంగా ఉంటుందనీ తెలుసుకోలేము. సంవత్సరాలు గడుస్తున్నాయి. అమ్మాయి వద్దనుండి ఉత్తరాలు రావడం తగ్గిపోతున్నది. వచ్చినా తాను కులాసాగా ఉన్నానని, తాను క్షేమంగా ఉన్నాననీ, నా క్షేమం వ్రాయమనీ రెండు ముక్కలు వ్రాసి ఉత్తరం ముగించేది.

హృదయానికి కష్టం కలిగేది. నాలో అమ్మాయి విషయం, ఒక వింత అనుమానాన్ని కలిగించింది. ప్రతి శలవులకు వచ్చేది. శలవలు అన్నీ అయ్యేవరకు ఉండి చివర మమ్మల్ని వదల లేక తాను వెళ్లలేక కంటతడి పెట్టుకుంటూ వెళ్లేది. రానురాను శలవల్లో ఆసుపత్రిలో పని చెయ్యాలని సాకుచెప్పి శలవలకు కూడా రావడం మానివేసింది. నాకు బాధ, అనుమానం కూడా వేధించడం మొదలుపెట్టాయి. ఒక యేడు శలవల్లో మునసబుగారి అమ్మాయి వచ్చింది. మా అమ్మాయి రాలేదు. మునసబుగారింటికి వెళ్లి వారి అమ్మాయిని, మా అమ్మాయి గురించి అడిగాను. ఆ అమ్మాయి "ఏమి చెప్పమన్నా రండీ! మీ అమ్మాయి వ్యవహారం ఏమి బాగోలేదు. మీరు ఏమీ అనుకోను అంటే చెబుతాను" అని అంది. నా హృదయంమీద పిడుగుపడ్డట్లుగా అయింది. చెప్పమ్మా నేనేమీ అనుకోను అని వణుకుతూన్న గొంతుకతో అన్నాను. మునసబుగారి కూతురు ఇలా చెప్పడం ప్రారంభించింది.

—నేను మీ అమ్మాయి ఒకే క్లాసులో కలసి అక్కచెల్లెండ్రకన్న ఎక్కువగా మెలుగుతూ చదువు సంధ్యలు సాగించాము. మీ అమ్మాయికి ఉండే తెలివితేటలు, మేధస్సు, ధారణ అతీతమైనవి. ఆమెకుండే సూక్ష్మబుద్ధితో అసమానమైనటు వంటి మార్కులు సంపాదిస్తూ ఆడవారి మీదనే కాకుండా, మగవారితో కూడా ఇంతటి ప్రతిభావంతులుండడం అసాధ్యం అని రుజువు చేసింది. మా కాలేజిలో అందరి దృష్టి ఈఆమెమీద పడింది. ఉపాధ్యాయులు కూడా ఆ అమ్మాయినెంతో గౌరవించేవారు.

మా క్లాసులో జాన్ అని ఓ కుర్రవాడుండేవాడు. ఆ కుర్రవాడు గొప్ప తెలివితేటలు కలవాడు. ఒకమారు పరీక్షలో మీ అమ్మాయికి ఫస్టుమార్కు వస్తే మరొకమారు పరీక్షలో ఫస్టుమార్కు అతను సంపాదించేవాడు. మీ అమ్మాయి అతమా ఒకర్ని మించినవారు మరొక

# అచ్చిరాని చదువులు

రుగా ఉండేవారు. అతని తల్లిదండ్రు లెవరో తెలియదు. కాకినాడ అనాథ శరణాలయం నుండి వచ్చాడు. అందమైనవాడు కాడు. పొడుగ్గా ఉంటాడు. ముఖం మాత్రం అతని తెలివితేటల్ని రుజువుచేసేట్టుగా ఏదో వింత చైతన్యంతో కలకులాడుతూ ఉంటుంది. ఆ ఏడు మేమంతా పరీక్షకు వెళ్లాం. అది ఏనాటమీ పరీక్ష. ఆ పరీక్షలో థియెరీ, ప్రాక్టికల్ అని రెండు ఉంటాయి. ఈ రెండూ కూడా ఎవరు ఉత్తమంగా ఉత్తీర్ణులైతే వాళ్లకు ఒడిక బంగారు పతకం ఇస్తారు. పరీక్షలై శలవులు గడిచాక, కాలేజీ ప్రారంభించిన మొదటి రోజున అధికంగా మార్కులు వచ్చినవారిని కొంత శ్లాఘించి, కొత్తగా మార్కులు తక్కువ వచ్చిన వారిని నిందించి ఈ పతక బహూకరణ జరుగుతుంది. ఈ తంతు ప్రిన్సిపాలుచేత జరుపబడుతుంది. అందరం క్లాసులో కూర్చున్నాం. అంతమంది మీఅమ్మాయికి బంగారం పతకం వచ్చి తీరుతుందని అనుకున్నారు. విద్యార్థులలో కొంతమంది జాన్‌కు వస్తుందని దృఢవిశ్వాసంతో ఉన్నారు. ప్రిన్సిపాల్ మా క్లాసులోకి వచ్చాడు. అందరం లేచి నిలబడ్డాం. కూర్చోండి అని సౌంజ్ఞ చేస్తూ ఈ విధంగా మాట్లాడడం మొదలుపెట్టాడు: 'రెండు గుర్రాలు సమానవేగం కలిగినవి పరుగిడుతూన్నప్పుడు ఒకే ముహూర్తంలో రెండూ గమ్యస్థానాన్ని చేరుతాయని చెప్పలేము. అందులో ఏదో ఒక గుర్రం ముందు చేరుతుంది. అది వేళావిశేషాన్నిబట్టి ఉంటుంది కాని, గెలిచిన గుర్రంలో ఉండదు. వోడిపోయిన గుర్రం న్యూనతపడవలసిన అవసరం లేదు. అలాగే పరీక్ష విషయంలో, మార్కుల విషయంలోకూడా అంతే. మార్కులు ఎవరికి ఎక్కువ వచ్చినా సమాన స్థాయి గలవాడయితే అతి తక్కువ వ్యత్యాసంతో వోడిపోతాడు. అలాగే జాన్ గెలిచాడు. సత్యవతి వోడిపోయింది. థియెరీలో సత్యవతి తెచ్చుకొన్నన్ని మార్కులు జాన్ తెచ్చుకోలేక పోయాడు. ప్రాక్టికల్లో జాన్ తెచ్చుకొన్నన్ని మార్కులు సత్యవతి తెచ్చుకోలేక పోయింది. ఈ విషయంలో సత్యవతికి కొద్దిగా అన్యాయం జరిగింది. ఈ ప్రాక్టికల్ పరీక్ష అందరికి కలిసి ఒకేసారి చేయలేము. జట్లు జట్లుగా విడదీసి పరీక్ష చేస్తాము. మృతకళేబరాన్ని కోసి మేము అడిగిన అవయవాలు చూపించాలి. దీనికి కాలపరిమితికూడా ఉంటుంది. మేమడిగిన అవయవాలను ఎవరు మేము విధించిన పరిమితి కాలంలో తీసి చూపించగలుగుతారో! వారు అవలంభించే విధానం చూపించే విషయాలు మీద ఆధారపడి ఉంటాయి మార్కులు. ఇది వారివారి అదృష్టాన్నిబట్టి ఉంటుంది. దురదృష్టవశాత్తు సత్యవతికి కొద్ది మార్కులు తక్కువ వచ్చాయి. అధికమైన మార్కులు తెచ్చుకున్నందుకు జాన్‌కు సంతోషంగా పతాకాన్ని బహూకరిస్తూ సత్యవతి కోసం జాలిపడుతున్నాను' అని ఉపన్యాసమిచ్చేసరికి మా హృదయాలమీద విద్యుల్లతలతో తయారుచేసిన కొరడాతో కొట్టినట్లనిపించింది. మేమంతా మవునంగా కూర్చున్నాం. జాన్ నిలబడి మెల్లగా చప్పుడు చేయకుండా ప్రిన్సిపాల్‌గారి వద్దకువెళ్లాడు. ప్రిన్సిపాల్‌గారు జాన్ వేసుకొన్న కోటుకు పతకాన్ని తగిలించె సమయంలో నిరాకరిస్తూ ఆ పతకాన్ని తనచేతికిమ్మనమని అన్నాడు. ఇది సాంప్రదాయం కాదని ప్రిన్సిపాల్‌గారు అన్నారు. జాన్ అందుకు 'నేనొక నూతన సాంప్రదాయాన్ని సృష్టిస్తున్నాను' అని చెప్పివారి చేతనున్న పతాకాన్ని పుణికి పుచ్చుకొని జేబులో నుండి ఒక కాగితం తీసుకొని చదవడం ప్రారంభించాడు. ఈలా చదివాడు. ''వైద్యవృత్తిని అవలంబింప దలచిన వైద్య విద్యార్థుల సౌకర్యం కోసం నేను చనిపోయిన 24గంటలలో నేనెక్కడ ఉంటే అక్కడకు దగ్గరగా ఉన్న వైద్య కళాశాలకు నా మృతకళేబరాన్ని చేర్చాలనీ కోరుతున్నాను. ఇది నా మరణ శాసనం అని చదివి ప్రిన్సిపాల్‌గారి చేతి కిచ్చాడు. ఇక బంగారు పతకం విషయంలో నా నిశ్చయం ఇది. మార్కులు ఎక్కువ రావడం నుంచి అధికారులు నాకీ పతకాన్నిచ్చారు. ఇది నా కష్టార్జితం. దీనిని నేను నాకు తోచినట్లు వినియోగించే అర్హత నాకుంది. మీ అందరి ముందు విన్నవించేదేమంటే సత్యవతిగారు నాకంటే అన్నివిధాల తెలివి అయినవారని మీ అందరకు మనవిచేస్తూ నా మార్కుల విషయాన్ని మరచిపోయి, నేను బహూకరిస్తున్న ఈపతకాన్ని స్వీకరించమని కోరుకుంటున్నాను.' అని అనేసరికి మా శరీరాలు పులకించాయి. ఆనందాశ్రువులు జడివానగా కురిశాయి. విద్యామందిరమంతా ఒక దివ్యమైన దేవాలయంగా మారిపోయింది. సత్యవతి లేచి గంభీరంగా జాన్ వద్దకు నడిచి వెళ్లింది. జాన్‌కు నమస్కరించింది. జాన్ పతకాన్ని ఆమెకు ఇచ్చి నమస్కరించాడు. ఆమె పతాకం చేత పుచ్చుకొని మా అందరినీ ఉద్దేశించి ఈరీతిని మాట్లాడడం ప్రారంభించింది. 'తోటి విద్యార్థులైన మీ అందరికి నమస్కరించి విన్నవించడమేమిటంటే?! ఉత్కృష్టమైన స్త్రీ అయితే ఒకరి వస్తువును తానుఆశించదు తనకున్నదానితోనే తాను సంతోషపడుతుంది. సరే తనకు వచ్చిన బహుమతిని తాను వినియోగించుకొనేందుకు తనకు హక్కు ఎలా ఉందో నా కిచ్చిన బహుమానాన్ని వినియోగించుకొనేందుకు నాకూ అంత హక్కే ఉంది. వారి ఔదార్యాన్ని మెచ్చుకొంటూ, వారి మాటను నేనెట్లా తిరస్కరించలేదో వారుకూడా నేచెప్పే మాటను తిరస్కరించేందుకు వీలులేదు. పురుషులు, పురుషులకు చేసే బహూకృతిని తిరస్కరించవచ్చునుకాని స్త్రీలు పురుషులకు చేసే బహూకృతిని పురుషులు నిరాకరించకూడదు. అలా నిరాకరిస్తే స్త్రీజాతినే అవమానించినట్టు.అందుచేత, నే చేసే చేతనాన్ని శిక్షనూ కూడా జాన్‌గారు అనుభవించి తీరాలి!' అని అంటూ తనచేతనున్న పతకాన్ని జాన్‌గారి కోటుకు తగిలించింది. జాన్, జాన్‌తోపాటు మేమంతా ఈ ఉదంతాన్ని ఆశ్చర్యంతో తిలకించాం. ఆనాటినుండి కళాశాలలో ఉండే విద్యార్థులంతా దేవతలను గౌరవించినట్లుగా సత్యవతిని, జాన్‌ను గౌరవిస్తారు. ఇది ప్రథమాశ్లేషం.

ఆఖరి సంవత్సరం పరీక్ష క్రిందటి యేడాది ప్యాసయి పోయింది. మీకు తెలియనివ్వలేదాసంగతి. పరీక్ష ప్యాసయ్యాక, అక్కడే ఆసుపత్రిలో హవుస్ సర్జన్‌గా పనిచేసింది. జాన్ అనారోగ్యం వల్ల పరీక్ష తప్పాడు. కొంత కాలం నుండి జాన్ సత్యవతి కలిసి కాపురం చేస్తున్నారు. బ్రహ్మమత రీత్యా వారు వివాహం చేసుకున్నారట. ఈ మధ్య మా కాలేజీలోనే ఎనాటమి ప్రొఫెసర్ పని ఖాళీ వచ్చింది. మీ అమ్మాయికి ఆ పని యిచ్చారు. ఈ శలవలు ఆఖరుని మీ అమ్మాయి ఏకాలేజీలో చదువుకొందో ఆ కాలేజీలోనే పెద్ద జీతంమీద ఉద్యోగాన్నిచ్చారు ఇంక పది రోజులలో కాలేజితెరుస్తారు. మీ అమ్మాయి ఉద్యోగంలో చేరుతుంది. ఈ విషయాలు నాకు తప్ప మరెవ్వరికి తెలియవు. మీరు మా తండ్రిగారి ద్వారా, మీ అమ్మాయి మాకు అప్పజెప్పారు కాబట్టి మీ అమ్మాయి మా ఇంట్లో ఎంతోకాలం ఉండి చదువుకొంటూ, మా


పై వారమే ప్రారంభం!

కొత్త సీరియల్ నవల

జీవితం మైనస్ సెంటిమెంట్

రచన:

యర్రంశెట్టి శాయి

కుటుంబంలో ఒకరై కలసి మెలసి ఉంది కాబట్టి, ఇంతకూ పెండ్లి అయిపోయాక ఎవ్వరూ ఏమీ చేయలేరు కాబట్టి చెప్పినా తప్పులేదని మీతో చేప్పాను. ఇది ఎవ్వరితోనూ అనకండి. మీ కడుపులో పెట్టుకోండి. ఆడది ఎంత ఉత్తము రాలైనా ప్రేమా, పెండ్లి విషయం వచ్చేసరికి, తల్లితండ్రులను ఎదిరించేందుకు జంకదు. ప్రేమ విషయంలో, స్త్రీల పెండ్లి విషయంలో తల్లితండ్రులు కూడ కాస్త ఉదారంగా సంచ రించాలి. పాతకాలపు భావాలు, మూఢనమ్మకాలు సడలించాలి. స్త్రీ భవిష్యత్తు జీవితంలో ఒక నూతన శకం ప్రారంభమవుతున్నది. అందుకు పురుషుడు కూడ తోడ్పడితేగాని సహృదయముతో వీక్షించి పాటుపడితేగాని శాసనాలు, చట్టాలు, చట్టుబండలు ఎన్నిజేసిన లాభంలేదు. అటు వంటి నూతన శకమునకు మీ అమ్మాయివంటి వారు పునాదులు వేసి నాంది పాడుతున్నారు. అందుచేత యిందులో మీరు అవమానపడవలసింది గాని, శాపనార్థాలు పెట్టేందుకుగాని ఏ మాత్రం అవసరము లేదు'' — మునసబుగారి అమ్మాయి తన కథ పూర్తిచేసింది. నేను నిలువునా నీరయి పోయాను. గుండె దడదడ కొట్టుకుంది. ఒంటిమీద ముచ్చెమటలు పోసాయి. కొంతసేపటివరకు నోట మాట వచ్చింది కాదు. తెప్పరిల్లి తెలివితెచ్చుకుని, పాపిష్టిరాలు, ఎంతపని చేసింది. సద్వంశమును సముద్రములో గలిపింది బ్రాహ్మణ జాతికే మచ్చ తెచ్చింది. పోని ఆ చేసుకున్నది ఒక బ్రాహ్మణునే జేసుకుంటే ఎంతో సంతోషించి ఉండేవాడిని. తల్లితండ్రి తెలియని, దిక్కు మొక్కులేని కిరస్తానీ మతం వాడిని జేసుకుంది. తన పూజ పునస్కారం ఏ మంటలో గలిపిందో? ఎప్పుడా పెళ్లి చేసుకుందో, అప్పుడే దానికి, మాకు తెగతెంపులయిపోయాయి. అది చనిపోయిన క్రిందలెక్క. ఇక దాని ఊసు నేను తలచను. బ్రతికుండగానే ఘటాశ్రాద్ధము జేసి నాకు ఒక్కతే కూతురని నిర్ణయించుకుంటాను. నిర్ణయించుకోవడమే కాదు, లోకంలో ప్రచారం కూడా అలాగుననే చేస్తాను. నీవు ఒక్క ఉపకారం చేసిపెట్టు. కాస్త నీవు మద్రాసు వెళ్లాక అక్కడ అది ఆసుపత్రిలో మరణించినట్లు ఒక ఉత్తరముక్క వ్రాసివేస్తే నన్ను రక్షించినదాని వవుతావు. ఈ మాత్రం ఉపకారం చేసిపెట్టు తల్లీ ! నీ మేలు మరువను. ఈ ఉన్న ఒక్కపిల్ల సంసారమైనా నిలబడాలిగదా ! దాని కడుపున బుట్టిన పిల్లలకు పెళ్లి పేరంటాలయేందుకు నాకీ ఉపకారముజేసిపెట్టు తల్లీ. నిన్ను ఆజన్మాం తము మరచిపోనన్నాను. నేనిలాగున అన్నందుకు మునసబుగారి అమ్మాయి కొంచెం నివ్వెరపడి వెల వెలబోయి నేనుజెప్పినపని తప్పకజేస్తానని వాగ్దానం చేసింది. నన్ను నీవు కలుసుకున్నట్లు గాని, నాకి విషయము తెలియజేసినట్లుగాని మా రెండవ దానితో ఎప్పుడూ అనకు.

మర్నాడు మునసబుగారి అమ్మాయి తిరిగి మద్రాసు వెళ్లిపోయింది. నాకు వ్రాస్తానని ఖరారు జేసిన ఉత్తరం వారం రోజుల వరకు వ్రాయలేదు. కారణం తెలుసుకోలేక ఖంగారు పడ్డాను. ఒకనాడు సాయంత్రము పోస్టు బంట్రోతు ఉత్తరం తెచ్చి యిచ్చాడు. ఆత్రంలో కవరుచించి చదివాను.

'పితృ సమానులైన రఘునాధరావుగార్కి, మీ మునసబుగారి అమ్మాయి అనేక నమస్కార ములు జేసి వ్రాయునదేమనగా నేను చెన్నపట్నము వెళ్లేసరికి మీ అమ్మాయి వూళ్లో లేదు. కోయం బత్తూరులో ప్లేగువ్యాధి రావడం నుంచి అనేక మంది మరణిస్తున్నారని గవర్నమెంటువారు పంపారు. నెల రోజులు అక్కడే ఉండి పని జేస్తూన్నదట. మీ అమ్మాయి భర్త జాన్ ఆసుపత్రిలోనే యున్నాడు. ఆయనకు జబ్బు తగ్గింది. అనారోగ్యమేమీ లేదు కాస్త నీరసంగా ఉండటం జేసి ఒక వారం రోజుల వరకూ ఆసుపత్రిలోనే యుండి, టానిక్ పుచ్చుకో మన్నారట. ఏది ఎలాగున్నా శలవులైపోవచ్చాయి. శలవులాఖరున మీ అమ్మాయి వచ్చి కాలేజీలో ''యనాటమీ'' ప్రొఫెసరుగా జేరటం తప్పదు గదా ! ఇక రేపు కాలేజీలు తెరుస్తారనగా తాను చెన్నపట్నము వస్తున్నానని తంతివార్త పంపింది మే మందరమూ ఆమెకొరకు ఎదురు చూస్తు న్నాము. ఆ రాత్రి ఒంటి గంటకు అనుకోకుండా హృదయరోగము వచ్చి జాన్ మరణించాడు మర్నాడుదయము మీ అమ్మాయి జేరుకుంది. నేను ఈ వార్త ఆమె చెవిని వెయ్యదలచుకోలేదు ఆమెకు వెంటనే తెలియజేస్తే హటాత్తుగా హృదయమాగి మరణించవచ్చు లేదా మనో చాంచల్యము సంభవించి, ఉన్మత్త అయిపో తుందేమోనన్న భయంచేత మేమంతా జాన్ మరణ విషయములో మౌనము వహించాము. ఆరోజు ఉదయము ఆమె కొరకు స్టేషనుకు పోయాము.

రైలు రావడం ఆలస్యమైంది రైలు తొమ్మిదిన్నరకు వచ్చింది పది గంటలకల్లా ఆవిడ కాలేజీలో జేరాలి. ట్రైను దిగడంతోనే నను కౌగలించుకొని 'జాన్ బాగా ఆరోగ్యంగా ఉన్నాడు కదూ !' అని నన్ను ప్రశ్నించింది. నేను కొండంత ధైర్యమును తెచ్చుకుని నా గుండె విచారంతో కృంగిపోతున్నా, వివర్ణమై వెలవెల బోతూ నా ముఖంలో ఉన్న భావాలు ఆమె గ్రహించకుండా ఉండేందులకు ముఖమును ప్రక్కకు త్రిప్పుకుని 'చాలా కులాసాగా ఉన్నాడని' అన్నాను. నా మాట నూతిలో నుంచి వేచిన కేక లాగున నాకే వినపడింది. ఇద్దరం బయలుదేరి కాలేజీకి వెళ్లాము మీ అమ్మాయి తాను కాలేజీకి వచ్చినట్లు సంతకం పెట్టింది క్లాసుకి వెళ్లి పాఠం చెప్పమన్నారు. క్లాసులో పాఠం వీణ వాయించినట్లుగా విద్యార్థులంతా మెచ్చుకునేటట్లు చెప్పింది. పాఠానంతరము, మృతశరీరం కోసి అవయవాలు విద్యార్థు లకు చూపించాలి విద్యార్థులను వెంటబెట్టుకుని మృతశరీరము లుంచబడే హాలు జేరుకుని బల్లమీద పడుకోబెట్టిన మృతశరీరం దగ్గిరకు వెళ్లి కప్పి ఉన్న గుడ్డ తొలగించింది. ఆ బల్లమీద జాన్ మృతకళేబరం సాక్షాత్కరించింది తుఫానుగాలికి వూగిపోయే మాధవీలతలాగ కంపించిపోయింది. కనులనుండి కన్నీరు జడివానలాగున కురిసింది. కొంతసేపు స్పృహతప్పి కొయ్యబారి నిర్జీవ ప్రతిమ లాగున నిలువబడి, చైతన్యము తెచ్చుకుని కన్నీరు కొంగుతో తుడుచుకుని తనకు స్వస్థత తొలగిం దని మరునాడు వచ్చి విద్యార్థులందరకు పాఠం చెపుతాను, ఆ మృతకళేబరం అలాగునే ఉంచమని

ఇటీవల హైదరాబాదు రవీంద్రభారతిలో 'సృజన ఆర్ట్ థియేటర్స్' వారు నిర్వహించిన ''హిప్నోమేజిక్'' ప్రదర్శనలో హిప్నాటిజం ప్రదర్శిస్తున్న ప్రొఫెసర్ బి. వి. పట్టాభిరామ్.



# శ్రీ నారాయణస్వామి ఆలయం

ప్రకాశం జిల్లా, కనిగిరి తాలూకా మిట్ట పాలెములోని "శ్రీ నారాయణ స్వామి" దేవాలయం ప్రతి ఆదివారం వేలాది భక్తులతో నిండి ఉంటుంది.

కొమ్మినేని మహాలక్ష్మమ్మ — వెంకయ్య దంపతుల కుమారుడు కొండయ్య.

కొండయ్య బాల్యంనుండి రాళ్ళు, రప్పల్ని కూడా పూజించడం వల్ల ఊరి పిల్లలు అతన్ని "పిచ్చి కొండయ్య" అనేవారు. కొండయ్య పెద్ద వాడవుతున్నా చదువు సంధ్యలు లేకుండా ఉన్నాడనే మనో వ్యాధితో అతని తండ్రి మరణించాడు.

తండ్రి మరణానంతరం కొండయ్య తల్లి, తమ్మునితో అనేక పుణ్యక్షేత్రాలు దర్శిస్తూ చీకటిపడే వేళకు ఏదో ఒక గ్రామంచేరి అక్కడ పురాణ కాలక్షేపము చేస్తూ ఉండేవాడు. ప్రజలు ఆయన్ని సాములు వారని పిలిచేవారు. ఆ సమయంలోనే తల్లిని కూడా కోల్పోయి, తమ్ముడు పాపయ్యతో కొండయ్య స్వగ్రామము చేరాడు.

స్వామిగా పేరుపొందిన కొండయ్య మిట్ట పాలెమునకు సుమారు మూడు మైళ్ళ దూరములో ఉన్న నారకొండ ప్రాంతాన్ని ఎంచుకొని అక్కడ బొమ్మ జెముడు చెట్టు పాలు త్రాగుతూ, కష్టములలో ఉన్న ప్రజలకు సేవ చేస్తూ ఉండేవారని ప్రతీతి. ఒకనాడు ఒక మహానుభావుడు "పిచ్చి కొండడవు నీవేనా, నీపిచ్చి కుదుర్చుటకే నేను వచ్చితి" నని ఆయనకు ఒక మంత్రము ఉపదేశించాడు. తరువాత అక్కడికి వచ్చిన తన తమ్మునితో, భగవంతుని ఆదేశానుసారం ఇకనుండి ప్రజలు నన్ను "నారాయణ స్వామిగా" పిలుస్తూ ఉంటారని చెప్పాడు.

ఈ కొండ ప్రాంతంలో నారాయణ స్వామి ఉండడంవల్ల దీనికి "నారకొండ" అని పేరు వొచ్చినదని చెప్పవచ్చు. ఇక్కడ దోనె ఒకటి నీళ్ళతో నిండిఉండి ఎన్ని తీస్తేమో మరల అన్ని దొనె మట్టం వరకు వస్తూ ఉండడం ఒక విశేషముగా పేర్కొనవచ్చు. అంతేకాక కొండ క్రింద "నగారా బండ" అనేది ఒకటి ఉంది. దీనిని తాకితే నగారా ధ్వని వస్తూ ఉంటుంది.

ఒక శుభ ముహూర్తమున ఆదివారం, అమావాస్య అందులోనూ మహా శివరాత్రి పర్వదినమున స్వామివారు జీవ సమాధి పొందారు. ఆ సమాధిమీద పాలరాతితో మలచబడిన స్వామి వారి విగ్రహము ప్రతిష్ఠింపబడి విశేషముగా భక్తులచే పూజింపబడుతున్నది.

ఆదివారం భక్తులు స్వామివారికి ఇష్టమైన పొంగలి నైవేద్యముగా పెట్టుదురు.

సంతానం లేనివారికి సంతానం కలగటం, చర్మవ్యాధులు తగ్గటం జరుగుతూ ఉంటాయని, అలాంటి వారిని ప్రత్యక్షంగా చూశామని ఆ ఊరి వారన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న తాను స్వగ్రామమైన కావలినుండి ఇక్కడికి వచ్చి స్వామి వారిని సేవించి ఆరోగ్యాన్ని పొందానని, ఆ తరువాత ఇక్కడి ప్రజల కోరికపై "ఆలయ పూజారిగా" ఉన్నానని, ప్రతి ఏటా మహా శివరాత్రికి సుమారు రెండు లక్షలమంది వచ్చి స్వామివారిని పూజిస్తూ ఉంటారని శ్రీ పాతకోట కృష్ణమూర్తి తెలియచేశారు.



(ఫొటో : హరి)

భక్తులు ఆలయాభివృద్ధికి పాటుపడినప్పటికీ, ప్రభుత్వం పూనుకొని, కోవిలం పాడు నుండి ఫర్లాంగు దూరములో నున్న మిట్ట పాలెమునకు రోడ్డు సౌకర్యం, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**— యేలేశ్వరపు నారాయణమూర్తి**

# అచ్చిరాని చదువులు

జెప్పి వెళ్ళిపోయింది. విద్యార్థులంతా ఆశ్చర్యపడ్డారు. సముద్రమంత కష్టము వచ్చినప్పుడు హిమనగమంత ధైర్యమును జూపిన, వనితయని కొందరు శ్లాఘించారు. నన్ను ప్రిన్సిపాల్ గారు పిలిపించి ఆ రోజంతా మీ అమ్మాయిదగ్గరే ఉండమని, ధైర్యం జెప్పమని, ఆమె ఎట్టిసాహసమైన పని జేయకుండా ఉండేటందుకని ఆ రాత్రి కూడాఆమెతోనే గడపమనిశలవిచ్చారు. ఆరోజంతా తన గదిలో కూర్చుని రోదించి, రోధించి నీరసము రాగా, మాంద్యంలో మీ అమ్మాయి గడిపింది. మీ అమ్మాయి నిదురలేకుండా ఏడుస్తూనేయుంది. రాత్రి రెండు గంటల వరకూ నేనూ ఆమెకు ధైర్యం చెబుతూ, ఆమెతోనే గడిపాను. రెండు గంటలు దాటాక నాకు చిన్న కునుకు వచ్చి నిద్దుర పట్టినది. ఆ పట్టిన నిదుర సూర్యోదయ మయేవరకు నాకు తెలివి రాలేదు. నాకు తెలివివచ్చి పక్కను చూచుసరికల్లా మీ అమ్మాయి నా పక్కనులేదు. నేను హుటాహుటిని ఏదో ప్రమాదం సంభవించి యుంటుందని అందరిని రమ్మని కేకలు వేశాను. కొంతమంది జేరారు. పక్క గది తలుపులు లోపల గడియవేసి ఉండుట వల్ల పిలిచి విసిగి ఏదో అఘాయిత్యము సంభవించిందని తలుపులు పగులగొట్టి లోపల ప్రవేశించాను. గదిలో ప్రవేశించేసరికల్లా దూలానికి తాడుతో ఉరి వేసుకున్న మీ అమ్మాయి గోచరించింది. అంతమంది కెవ్వన కేకవేశాము. ప్రిన్సిపాలుగారికి కబురు పంపాము. మీ అమ్మాయి చీరకొంగున ముడివేయబడి ఉంది. ఆ కొంగు విప్పేసరికల్లా అందులోనుంచి తాను వ్రాసిన ఉత్తరం ఒకటి క్రిందబడింది. ఆ ఉత్తరంలో ఈ రీతిన వ్రాయబడి యుంది :

'నా భర్త మరణించాక, నాకీ లోకంతో పని లేదని నాకు తెలుసును. నా భర్తలాగే, నా శరీరమునకు గూడ జీవితానంతరము ఒక పవిత్రమైనటువంటి పని గలదని నాకు తెలుసును. అందుకనే నాకు వైద్యము తెలిసి, సునాయాసముగా మరణము సంభవించు టెట్లగునో తెలిసికూడా నేను ఉరిపోసుకుని మరణించటానికి కారణం ఉన్నది. రేపు ఉదయం నా భర్త శరీరముతోపాటు, నా శరీరమును కూడ విద్యార్థుల వ్యాసంగము కోసం శాస్త్రాభ్యాసము కోసం వాడుకొనివచ్చునని నేను మరణశాసనము చేస్తున్నాను. ఇంతకన్నా వేరే వ్రాసేందుకు ఏమీ లేదు.

మీ మునసబుగారి అమ్మాయి.' ★

ఆంధ్రపత్రిక—సచిత్ర వారపత్రిక
1961 జూలై 5
సంచిక నుంచి